క్లుప్తంగా

పశుగ్రాసంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న పశు వైద్యాధికారులు

కాశినాయన: పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా మండలంలోని గంగనపల్లెలో పశువైద్యాధికారి రామారావు ఆధ్వర్యంలో పాడి రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశుగ్రాసంలో మెలకువలు, వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ గురివిరెడ్డి, సిబ్బంది, సర్పంచ్ బి.ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం


మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే పుట్టా

ఖాజీపేట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాతావరణంలో మార్పు తీసుకురావాలి అని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మండలంలోని పత్తూరు పరిధిలో మంగళవారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి భావితరాలకు మంచి వాతావరణం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజాసంపతి, ఖాజీపేట మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిరుపేదలకు ఉచితంగా మొక్కలు అందిస్తున్నట్లు బి.మఠం మాజీ ఎంపీపీ రేకలకుంట సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని రేకలకుంట పంచాయతీ వాంపల్లెచెరువు ఎస్సీ కాలనీ వ్యవసాయ పొలాల్లో మంగళవారం ఆయన మొక్కలు నాటారు. చెన్నుపల్లె సుబ్బారెడ్డి, భూతప్పనాయుడు, ఏపీఓ హరికృష్ణ, రేణుక, వెంకటేష్, నరసింహులు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పూర్తి చేయండి

పోరుమామిళ్ల: విదేశీ వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు చేసిన తర్వాత రిజిష్టర్ చేయాలనడం సబబుకాదని ఆప్కాస్ మాజీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణచక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో విదేశీ వైద్య విద్య పూర్తి చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, ఇక్కడ రెండు సంవత్సరాలు అనడం సరికాదన్నారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వాళ్లను కలవకుండా పోలీసులు అడ్డుకోవడం, వారి పట్ల అమానుషంగా ప్రవర్తించడం న్యాయం కాదన్నారు. నేషనల్ కౌన్సిల్‌తో చర్చలు జరిపి విదేశీ వైద్య విద్యార్థులకు రాష్ట్రంలోనే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు.

ఘనంగా పీర్ల పండగ

పోరుమామిళ్ల: పీర్ల పండగ సందర్భంగా పట్టణంలోని ఉద్దికట్టవీధిలో దర్గా మౌలాలి, పెద్ద పీరయ్య స్వాములకు మంగళవారం రామాయపల్లె నుండి సానికెలు, గంధం, బండి మొద్దులు తీసుకొచ్చారు. 40 ఏళ్లుగా పిడుగు కుటుంబీకులు గ్రామ ప్రజల సహకారంతో సాంగ్యం ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మంగళ వాయిద్యాలు, కర్రసాము, కోలాటంతో ప్రదర్శనగా వచ్చి దర్గాలో వాటిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిడుగు మస్తాన్, రమణయ్య, పేరయ్య, నారాయణ, గాంధీ, శ్రీధర్, సిద్దయ్య, శ్రీకాంత్, కిషోర్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతపై విచారణ

రాజుపాళెం: మండలంలోని వెల్లాల అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అనుమతులు లేకుండా చెట్లను నరివేయడంపై విచారణ చేపట్టాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ కోరారు. ఆ పాఠశాల వద్ద మంగళవారం నిరసన తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతికి అనుగుణంగా పెరిగిన చెట్లను నరకడం బాధాకరమన్నారు. అటవీ శాఖ అధికారులు, రేంజర్ పాఠశాలకు వెళ్లి పరిశీలించి కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.

దేశవ్యాప్త సమ్మె

ప్రొద్దుటూరు: దేశవ్యాప్తంగా బుధవారం జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ కోరారు. విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సమ్మెలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శేఖర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కార్మికులతో ర్యాలీ

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు చైతన్య తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ రోడ్డు మీదుగా విజయా బ్యాంకు వరకూ ర్యాలీ సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

మైదుకూరు: దేశ వ్యాప్తంగా బుధవారం జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు షరీఫ్, సభ్యులు రాజశేఖర్, హుస్సేన్, గురయ్య తెలిపారు. మైదుకూరులో మంగళవారం జరిగిన సమావేశంలో సీపీఎం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాల తీరుకు నిరసనగా 11 ట్రేడ్ యూనియన్లు చేసే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని కోరారు.

జన హృదయాల్లో నిలిచిన నేత వైఎస్సార్


వైఎస్ జయంతి కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


ప్రొద్దుటూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు పరిచయం చేశారని ఎంపీపీ శేఖర్‌యాదవ్, ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపారు. వైఎస్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు జీవితాంతం మరిచిపోలేనివి అన్నారు. కార్యక్రమంలో కల్లూరు నాగేంద్రరెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, గజ్జల కళావతి, మార్తల ఓబుళరెడ్డి, ఈదుల లక్ష్మీనారాయణరెడ్డి, బీఎస్‌ఆర్, కమటం చెన్నారెడ్డి, వెంకటేష్, పన్నీటి కాశయ్య, తుపాకుల వెంకటరమణ, చౌడం రవీంద్ర, మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, జంగమయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కల్లూరులో కల్లూరు నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

ప్రొద్దుటూరు: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ద్వార్శల గురునాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మోడెం సందీప్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సరైన సమయంలో రక్తం అందక మరణిస్తున్నారన్నారు. కల్లూరు నాగేంద్రారెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, బాలజీ నివాస్, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, జీవీ సుబ్బయ్య, పాతకోట మునివంశీధర్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వైఎస్ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

మైదుకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు రఘురామిరెడ్డికి తినిపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. 2004 ఎన్నికలకు ముందు ఉచిత కరెంట్ ఇస్తామని వైఎస్ ప్రకటించగా చంద్రబాబు విద్యుత్ తీగలపై బట్టలు ఆరేయాలని ఎద్దేవా చేశారని తెలిపారు. ఆయన వారసుడిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఖాజీపేట మండలం భూమాయపల్లెకు చెందిన తప్పెట్ల రామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవి దంపతులను రఘురామిరెడ్డి శాలువా పూలమాలతో సత్కరించారు. నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో జయచంద్రారెడ్డి, తెలిదేల లక్ష్మయ్య, ఏవీ.సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, గల్లా నరసింహారెడ్డి, కేపీ.లింగన్న, నేట్లపల్లె శివారం, రాఘవరెడ్డి,మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, గుడిపాడు బాబు, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, గోశెట్టి లక్ష్మయ్య, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బయ్య, అమరనాథ్‌రెడ్డి, భూమిరెడ్డి సుబ్బరాయుడు, వెంకటసుబ్బన్న, రాజశేఖర్‌రెడ్డి, జేష్టాది రవి, పిల్లి నాగయ్య, గోవిందు రవి, మైనారిటీ నాయకులు ట్రాక్టర్ గౌస్, ఖాదర్, కందనూరి షరీఫ్, గౌస్‌పీర్, గౌస్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

బి.కోడూరు: దివంగత మహానేత వైఎస్‌రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. బి.కోడూరులో రామకృష్ణారెడ్డి, మునిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, మేకవారిపల్లెలో రమణమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రహల్లాదరెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బయ్య, తుమ్మలపల్లెలో శేషారెడ్డి, రెడ్డివారిపల్లెలో రామలక్ష్మిరెడ్డి, మధు, మున్నెల్లిలో మాధవరెడ్డి, ఓ.ప్రభాకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పెద్దుళ్ళపల్లెలో రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు.

గోపవరం: మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి అభిమానులు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. రవిచంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సరస్వతి, పుల్లయ్య, శివారెడ్డి, సుందర్‌రామిరెడ్డి, తిరుపాలు, రమణారెడ్డి, శ్రీరాములురెడ్డి, అబ్బిరెడ్డి, నరసారెడ్డి, నరసింహులు,వెంకటసుబ్బయ్యపాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్: మండలంలోని అమృతానగర్‌లో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఆప్కాబ్ మాజీ చైర్మన్ మల్లేల ఝాన్సీరాణి, మల్లేల రాజారాంరెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. గోపాల్ యాదవ్, డిష్ శ్రీను, వార్డు మెంబర్ బాషా పాల్గొన్నారు.

ఖాజీపేట: ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీపీ.రాఘవరెడ్డి అన్నారు. వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సుంకేశులలోని వైఎస్సార్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. తవ్వారిపల్లెలో అమరేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు డీఎల్.శ్రీనివాసులురెడ్డి, ఏటూరు శివారెడ్డి, కూనవారిపల్లె సుబ్బారెడ్డి, కొండారెడ్డి, రమణ పాల్గొన్నారు.

కలసపాడు: కలసపాడు, ఎగువరామాపురం, తెల్లపాడు గ్రామాల్లో వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు అంకన గురివిరెడ్డి, సూధ రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణ యాదవ్, చిత్తా రాజశేఖరరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఎంపీపీ ఏవీ.భాస్కర్‌రెడ్డి, కె.సుబ్బారెడ్డి, షరీఫ్, రాంబాబు, సింగరయ్య, మస్తాన్‌వలి, మహబూబ్‌బాషా, సురేష్ యాదవ్, నారాయణరెడ్డి, జయన్న, మధుసూదన్ రెడ్డి, అనిల్‌రెడ్డి, బాలుడు, తదితరులు పాల్గొన్నారు.


బి.మఠంలో కేక్ కట్ చేస్తున్న యువ నాయకులు


సుంకేశులలో నివాళులర్పిస్తున్న నాయకులు


అనగంపలిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాగార్జునరెడ్డి


దువ్వూరులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల అభ్యున్నతికి వైఎస్సార్ కృషి

దువ్వూరు: దువ్వూరులోని మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, చెంద్రాయుడు, మాబూషరీఫ్, కొట్టే మురళి, సంగన లక్ష్మిరెడ్డి, పీపీ.రమణయ్య నాయుడు, చిరాకిబాషా, జెర్రి హరికృష్ణ, కానాల ఓబుళరెడ్డి, పుల్లగూర కృష్ణయ్య, జిల్లెల్ల గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, అబ్దుల్ వహాబ్, చిన్న, సాంబశివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరువలేని నాయకుడు వైఎస్సార్

అట్లూరు: ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకుని మరువలేని నాయకుడుగా వైఎస్.రాజశేఖరరెడ్డి నిలిచారని మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, ముడుమాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు, రెడ్డిపల్లి, కొండూరు, కుంభగిరి క్రాస్ రోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహాలకు మంగళవారం పాలాభిషేకం జరిపారు. రొండా మాధవరెడ్డి, బోవిళ్ల చిన్న సూరారెడ్డి, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, రాజవోలు సుబ్బారెడ్డి, అందూరు చిన్నబయపురెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, రమణారెడ్డి, లక్ష్మినరసారెడ్డి, లక్ష్మిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటేష్, రమణయ్య, రామసుబ్బారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

కాశినాయన: మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. నరసాపురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుండం హనుమంతరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనగంపల్లి బాలమ్మ వృద్ధాశ్రమంలో పోలిరెడ్డి నాగార్జునరెడ్డి వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. నాగసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, పిచ్చిరెడ్డి, రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య ఆచారి పాల్గొన్నారు.

ప్రజల గుండెచప్పుడు రాజశేఖరరెడ్డి

పోరుమామిళ్ల: వైఎస్‌ఆర్ అంటే ప్రజల గుండె చప్పుడని, పేదల సంక్షేమానికి, అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమని పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షుడు సీఎం.బాషా, చెన్నురాజశేఖర్, జడ్పీటీసీ ముత్యాలప్రసాద్, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. వైఎస్‌ఆర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లె నరసింహులు, రాజీవ్‌బాషా, చాపాటి నారాయణ రెడ్డి, రవిచంద్రారెడ్డి, జగదీష్‌రెడ్డి, మస్తాన్, రఘునాథరెడ్డి, రమణారెడ్డి, ఇస్సాక్, ముర్తుజ, గురప్ప, చెంద్రాయుడు, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి వైఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైయస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నాగార్జునరెడ్డి బాలమ్మసత్రంలో వృద్ధులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, ఓబయ్య, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చాపాడు: చాపాడులో తెలిదేల లక్షుమయ్య వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ శాంతురాజు, మల్లికార్జునరెడ్డి, కిషోర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, జయసుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, జమాల్, గండురాజు, జాఫర్, నాగయ్య పాల్గొన్నారు. రామోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, మహేష్‌యాదవ్, లక్ష్మీరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కుళ్లాయిరెడ్డి, వాసు, జయరాముడు, ఎల్లారెడ్డి వైఎస్‌కు నివాళులర్పించారు.

చిరస్మరణీయులు ... వైఎస్సార్

బద్వేలు అర్బన్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బోడపాటి రామసుబ్బారెడ్డి అన్నారు. దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా స్థానిక బైపాస్‌రోడ్డు, ఎన్‌జీవో కాలనీ, గుంతపల్లె క్రాస్ రోడ్డులలో వైఎస్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. గోపాలస్వామి, చిన్న పోలిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, యద్దారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, రమేష్‌బాబు, పుత్తాశ్రీరాములు, డాక్టర్ బి.మునెయ్య, రామ్మోహన్, హసాన్, బిజ్జంరమణ, ఉమర్, సుబ్బారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, మౌలాలి, రఘురామిరెడ్డి, రామచంద్రనాయుడు, శ్రీనివాసుల నాయుడు, రోశిరెడ్డి, రజనీకాంత్, ప్రతాప్, చెన్నయ్య, ఓబులేసు, సి.నారాయణ పాల్గొన్నారు.

రాజుపాళెం: మండలంలోని కొర్రపాడులో వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్, కొండారెడ్డి ట్రాన్స్‌పోర్టు అధినేత బాణా వెంకట కొండారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి, వీరభద్రారెడ్డి, భూపాల్ రెడ్డి, తిరుమల రెడ్డి, బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. వాసుదేవాపురంలో సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కొండారెడ్డి, శివ, బిటి మల్లారెడ్డి, మోహన్ లమాల వేసి, కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచి పెట్టారు.

ఖాజీపేట: ఖాజీపేట త్రిపురవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు వినోద్‌కుమార్‌రెడ్డి, రాజమల్లు రవిశంకర్‌రెడ్డి హజరై కేక్ కట్ చేశారు. సన్నపల్లెలో వినీత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. ఖాజీపేట బస్టాండ్‌లో ఏపీఐబీసీ మాజీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేశారు. ఈకార్యక్రమంలో వీర శివారెడ్డి, సాయి కుమార్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, పెద్దిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అగ్రహారం శివ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మఠం నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్ జయంతిని స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహరాచారి, సోమయ్య, ఎత్తపు సుబ్బారెడ్డి, బండి సుబ్బరాజు, బద్దెల శ్యాంసుందర్‌రెడ్డి, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, తిప్పన నాగార్జున, నరసింహ, పెసల రవి, వెంకటేష్, వీర, గురివిరెడ్డి, సద్దాం, బ్రహ్మయ్య పాల్గొన్నారు.


త్రిపురవరంలో కేక్‌ను కట్ చేస్తున్న రవిశంకర్‌రెడ్డి


గుంతపల్లె క్రాస్ రోడ్డులో


పోరుమామిళ్లలో పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న విశ్వనాథరెడ్డి


నరసాపురంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కలసపాడు మూడు రోడ్ల కూడలిలో


బి.కోడూరులో


కల్లూరులో కేక్ తినిపిస్తున్న నాగేంద్రారెడ్డి


చాపాడులో వైఎస్ జయంతి వేడుక


అట్లూరు క్రాస్ రోడ్డులో


పోరుమామిళ్లలో వైఎస్ జయంతి

నిరుపేదలకు ఇచ్చిన భూములు చూపండి

బ్రహ్మంగారిమఠం: కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు ఇచ్చిన డీకేటీ పట్టాలకు సంబంధించిన భూములు చూపాలని సీపీఐ, సీపీఎం మండల శాఖల కార్యదర్శులు పెడల్ల పల్లె ప్రభాకర్, గండి సునీల్ వేర్వేరుగా కోరారు. తహసీల్దారు రాజనరసింహను మంగళవారం వారు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో సోమిరెడ్డిపల్లె, డి.నేలటూరు. చౌదరవారిపల్లె, నరసన్నపల్లె, గుండాపురం, మలుగుడుపాడు గ్రామాల నిరుపేదలు తమకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన భూములు చూపాలంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇప్పటివరకూ వారికి భూములు చూపకుండా రెవెన్యూ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడంలేదన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి పట్టాలు పొందిన నిరుపేదలకు భూములు చూపాలని తెలిపారు.


తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక

చాపాడు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ వీర కిశోర్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండల సిబ్బంది ప్రణాళికలను సిద్ధం చేయాలని, ప్రజల అవసరాలు, ఆదాయ వనరులను గుర్తించాలన్నారు. అనంతరం ట్రైనర్ జానకీరామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవిశంకర్, హౌసింగ్ ఏఈ ప్రమోద్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్: పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో వర్షన్ 2.0పై మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీల ప్రొఫైల్, వివిధ శాఖల పురోగతి తదితర అంశాలను ప్రగతి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.

ఘనంగా అంకాలమ్మ బోనాల పండుగ

బి.కోడూరు: మున్నెల్లి అంకాలమ్మ దేవాలయంలో ఆషాఢ మాస బోనాల సారె పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఓ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.


అంకాలమ్మ అమ్మవారు

ఉద్యాన పంటలను సాగు చేసి లాభాలను పొందవచ్చు

బి.కోడూరు: మండలంలోని తుమ్మలపల్లెలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో కౌశిక వరి నారుమడిని పరిశీలించి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఖరీఫ్ 2025 పంటల బీమా కొరకు రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. ఎకరాకు పత్తికి రూ.2 వేలు, వేరుశెనగకు రూ.560, బత్తాయికి రూ.2750, అరటికి రూ.3025లు ప్రీమియంను ఈ నెల 15వ తేదీలోపు, వరికి ఆగస్టు 15లోపు చెల్లించాలన్నారు.

ప్రొద్దుటూరు రూరల్: రైతులు ఉద్యాన పంటలను సాగు చేసి మంచి లాభాలను పొందవచ్చునని ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో రైతు మల్లికార్జున పొలంలో మంగళవారం పండ్ల తోటల పెంపకంలో భాగంగా కొబ్బరి చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉపాధి హామీ పథకం నిధులతో ఉద్యాన పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో నంద్యాల రాఘవరెడ్డి, ఏపీఓ మహేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మైదుకూరు: పంటల సాగులో రైతులు కొత్త పద్ధతులను అవలంబించాలని కడప రైతు శిక్షణ కేంద్రం డీడీఏ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మిట్టమానుపల్లె, పప్పనపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెట్టుబడులు తగ్గించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అనంతరం రైతులతో జీవామృతాన్ని తయారు చేయించారు. ఏడీఏ రమణారెడ్డి, ఏడీ కృష్ణమూర్తి, ఏవో బాలగంగాధర్‌రెడ్డి, కేవీకే శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్‌పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్: మండలంలోని కేసీ ఆయకట్టు, బోర్ల కింద వరి పంటను సాగు చేసే రైతులకు మంగళవారం వరి విత్తనాల మినీ కిట్లను ఏడీఏ అనిత పంపిణీ చేశారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రాజోలు నుండి సరఫరా అయిన ఆర్‌ఎల్‌జీ 7034, 7038 రకాల వడ్ల మినీ కిట్లను ఆమె రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వరహరి కుమార్, రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

చాపాడు: మండలంలోని విశ్వనాథపురం, లక్ష్మీపేట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏవో పద్మలత మాట్లాడుతూ వరిసాగుకు ముందు జీలుగ, జనుము అందిస్తామని తెలిపారు. సుప్రియ, సురేష్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై సదస్సు

కాశినాయన: పోరుమామిళ్ల రంగసముద్రం సచివాలయం-1లో బుధ వారం ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యానఅధికారి శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆయిల్‌ఫాం సాగు చేపట్టబోయే రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దేశ పునర్నిర్మాణం కోసం కృషి

బద్వేలు అర్బన్: దేశ పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏబీవీపీ హాస్టల్స్ విభాగం రాష్ట్ర కన్వీనర్ అభిలాష్ అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గౌతమ్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత ఉంటే దేశ స్వరూపాన్ని మార్చవచ్చు అన్నారు. రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, రఘునాథరెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

బద్వేలు అర్బన్: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం చేయవచ్చని తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ అన్నారు. జాతీయ డెంగీ మాసోత్సవంలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్త చెరువు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష, జనార్దనరావు, వీణ, సునీత పాల్గొన్నారు.

గోపవరం: పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సెంట్రల్ టీమ్ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్ ఆదేశించారు. గోపవరం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సెంట్రల్ టీమ్ మంగళవారం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించింది. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ హసీన, విజయకుమార్, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పరిసరాలను తనిఖీ చేస్తున్న అధికారులు

బద్వేలు అర్బన్: మాతా శిశుమరణాలు సంభవించకుండా క్షేత్ర స్థాయిలో సిబ్బంది శ్రద్ధ కనబరచాలని తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.రాజేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారంనిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. రక్తపోటు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ సౌమ్య, శంభుప్రసాద్, పాల్గొన్నారు.